క్లుప్తంగా

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం



రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించిన దృశ్యం

కదిరి అర్బన్: ఆర్టీసీలో ఉద్యోగ విరమణ చేసి, 75 ఏళ్ల వయస్సు పైబడిన ఉద్యోగులను శుక్రవారం స్థానిక నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డిపో మేనేజర్ హరిమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిటైర్డ్ ఉద్యోగుల సేవలను కొనియాడారు. అనంతరం 12 మంది రిటైర్డ్ ఉద్యోగులను దుశ్శాలువా కప్పి, పులమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ ఉపాధ్యక్షుడు ఎన్వీ రమణ, కార్యదర్శి బైరిశెట్టి, రామకృష్ణ, రామచంద్ర, అజీజ్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

రామగిరి: పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శనివారం హాజరవుతారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం గంతిమర్రి, కుంటిమద్ది, పోలేపల్లి, మాదాపురం, నసనకోట, ఎంసీపల్లి, పెద్దకొండాపురం, పేరూరు, రామగిరిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వలంటీర్లు

బత్తలపల్లి: గౌరవ వేతనం కింద ప్రభుత్వం తమకు రూ.750 పెంచడం సంతోషంగా ఉందని వలంటీర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పరాచెరువు సచివాలయం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి వారు క్షీరాభిషేకం చేశారు. కొన్ని మీడియా సంస్థలు తమపై తప్పుడు కథనాలు రాస్తున్నట్లు మండిపడ్డారు. గౌరవ వేతనంలో వలంటీర్లు అందరూ సంతృప్తిగానే ఉన్నామన్నారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి దంపతులు వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిమనోహర్, సర్పంచు మొర్రెడ్డిగారి శారదమ్మ, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటరంగారెడ్డి, వలంటీర్లు తరుణ్‌కుమార్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వీరప్రసాద్, మురళీధర్‌రెడ్డి, మణికంతేశ్వరి, హేమ, నందిని, వరలక్ష్మీ, భార్గవి, శైలజ, కల్పన, నరేంద్ర, ప్రవీణ్, కార్యదర్శి అలువేలు మంగమ్మ, శిరోమణి, రోజా, పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పూజలు



శనీశ్వరస్వామి ఆలయం వద్ద టెంకాయలు కొడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎన్పీకుంట: జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా గెలవాలని కోరుతూ గొకనపేట సర్పంచ్ రామాంజులురెడ్డి పలువురు నాయకులతో కలిసి శుక్రవారం పావగడ శనీశ్వరస్వామి ఆలయంలో పూజలు చేయించారు. 101 టెంకాయలు కొట్టారు. కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ అఖండ మెజారిటీతో గెలవాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, ఉపసర్పంచ్ హిదాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికే 'జగనన్న ఆరోగ్య సురక్ష'



కనగానపల్లి మండలం ముక్తాపురంలో ఆరోగ్య సురక్ష పత్రాలు అందజేస్తున్న దృశ్యం

బత్తలపల్లి/తలుపుల/తాడిమర్రి/కనగానపల్లి/చెన్నేకొత్తపల్లి: రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు జరిగాయి. బత్తలపల్లి మండలం సంజీవపురం, తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి, తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి, కనగానపల్లి మండలం ముక్తాపురం, చెన్నేకొత్తపల్లి లో దాదాపు 720 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, సర్పంచ్ ధనశ్రీ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, ఎంపీడీఓ సాయిమనోహర్, తహసీల్దార్ కే.శ్రీధర్, ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు, సర్పంచ్ పిట్టు పెద్దశివారెడ్డి, ఎంపీహెచ్ఎస్‌లు రామ్ కుమార్, నారాయణమ్మ, ఎంఎల్‌హెచ్ఎస్ సాయికీర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, వెంకటశివారెడ్డి డాక్టర్లు కిశోరి, గైనకాలజిస్ట్ కోమల తదితరులు పాల్గొన్నారు.

అవ్వాతాతలకు మూడు వేల కానుక

- సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కడదాం
- ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పీవీ సిద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



కొత్తచెరువులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



కొత్తచెరువులో జరిగిన కార్యక్రమానికి హాజరైన పింఛన్‌దారులు

పుట్టపర్తి టౌన్: పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కడదామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్‌లో శుక్రవారం మండల స్థాయి వైస్సార్ పింఛన్ల కానుక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన హామీల్లో 99.5 శాతం నేరవేర్చారన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాలకు రూ.3 వేల పింఛన్ అందిస్తున్నట్లు వెల్లడించారు. కొత్తచెరువు మండలంలో గత ప్రభుత్వంలో 3 వేల ఫింఛన్లు ఉండగా.. గప్పుడు 7,047 మందికి పింఛన్లు మంజూరు చేశామని గుర్తు చేశారు. గతంలో పేదలను పట్టించుకోని చంద్రబాబుకు ఎన్నికల సమయంలో మాత్రమే పేదలు గుర్తుకొస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్ బాబు, పవన్‌ను నమ్మి సైకిల్ గుర్తుకు ఓటు వేస్తే కుక్క తోక పట్టుకుని గోదావరిని ఈదినట్లే అన్నారు. పదవి కోసం మామ ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు మీకు న్యాయం చేయరని తెలిపారు. అలాంటి చంద్రబాబు మనకు అవసరం లేదని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ అన్ని వర్గాల ప్రజలు, మహిళలకు న్యాయం చేస్తున్న జగనన్నకు అండగా నిలవాలన్నారు. 2024 ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, జగన్ మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయసలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్ప, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు షాన్‌షేట్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సోముశేఖర్‌రెడ్డి, మండల పరిశీలకులు, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీపీ గాయిత్రి, వైస్ ఎంపీపీలు రాజా, సరళాదేవి, మండల కన్వీనర్ జగన్ మోహన్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ భాస్కర్, మండల అగ్రీబోర్డు చైర్మన్ శ్యామ్‌సుందర్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు నాగభూషణ, పోతిరెడ్డి, తిప్పారెడ్డి, ఎంపీటీలు రఫీ, అశోక్, కేశవ, కృష్ణారెడ్డి, సర్పంచులు అలివేలమ్మ, నాగరాజు, కేశవరెడ్డి, రూప్లానాయక్, ఇందిరమ్మ పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు భరోసా

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం పింఛన్ల పంపిణీ జోరుగా సాగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరై, లబ్ధిదారులకు పెంచిన రూ.3 వేల పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ పింఛన్లను రూ.3 వేలకు పెంచి ఆర్థిక భరోసా కల్పించారని తెలిపారు. వలంటీర్ల ద్వారా తెల్లవారుజామునే పింఛన్ అందజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబులా ఓట్లు కోసం మాయమాటలు చెప్తారని, ఆయన చెప్పే మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. గత టీడీపీ పాలన, వైఎస్సార్ పాలన మధ్య తేడా గమనించాలన్నారు. జగనన్న హయాంలో ముదిగుబ్బ నుంచి కోడూరు వరకు నేషనల్ హైవే తీసుకొచ్చామన్నారు. అలాగే బుక్కపట్నం మండలంలో ప్రతి గ్రామానికి కోట్ల రూపాయలతో సీసీ, బీటీ రోడ్లు నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రమణారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు కేశప్ప, సచివాలయాల కన్వీనర్, యూత్ లీడర్ గోవర్ధన్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు అదినారాయణ, పార్వతి, మండల అగ్రీబోర్డు చైర్మన్ నాయుడు, బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కిష్టప్ప, సర్పంచ్‌లు నాగలక్ష్మి, రమణయ్య, ఎంపీటీసీ పర్వీన్, పతంజలి, గోపాల్, మండల పరిశీలకులు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు రమణారెడ్డి నాయకులు కేశప్ప పాల్గొన్నారు.

గాండ్లపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రం సంక్షేమంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రూ.3 వేలకు పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇచ్చిన మాట మేరకు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, అక్కాచెల్లమ్మలకు నూతన సంవత్సర కానుకగా పింఛన్‌ను రూ.3 వేలకు పెంచారని తెలిపారు. కదిరి నియోజకవర్గంలో 47 వేల మంది లబ్ధిదారులకు పింఛన్లు అందుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామానాయక్, సర్పంచ్ రహంతుల్లా, ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జల రవీంద్రా రెడ్డి, జెడ్పీ కో–ఆప్షన్ ఫయాజ్ అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీంద్రా నాయక్, సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ హైదర్‌వలీ, మాజీ కో–ఆప్షన్ సికిందర్, ఆర్బీకే అధ్యక్షుడు శంకర్‌నాయుడు, ప్రతాపరెడ్డి, సర్పంచ్ నాగభూషణం రెడ్డి, చలపతి, హుస్సేన్‌పీరా, బహువుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండలంలోని కుమ్మరవాండ్లపల్లిలో వైఎస్సార్ పెన్షన్ కానుకను ఎమ్మెల్యే సిద్దారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పింఛన్‌ను రూ.2,250 నుంచి ప్రారంభించి నేడు రూ.3 వేలకు పెంచారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, నాయకులు మణికంఠనాయక్, బత్తల ఆదినారాయణ, మండల కన్వీనర్ ప్రకాష్, వైస్ ఎంపీపీ ఆనంద్ నాయక్, ఎంపీటీసీ పుల్లయ్య పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని అన్ని వార్డుల్లో శుక్రవారం పింఛన్ల పంపిణీ చేపట్టారు. 38వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మెన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్‌బేగం, సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ చాంద్‌బాషా, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బాలిరెడ్డి పింఛనుదారులకు రూ.3 వేల చొప్పున అందించారు. దుర్గానగర్‌లో కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వార్డు ఇన్‌చార్జ్ బాలిరెడ్డి తదితరులు పింఛనుదారులకు భోజన వసతి కల్పించి, పింఛను అందించారు. ఎమ్మార్సీలో కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి పింఛనుదారులకు నూతన పింఛను అందించారు.

పింఛన్ల పెంపు చరిత్రాత్మకం..

ధర్మవరం: అవ్వాతాతల పింఛన్‌ను రూ.3 వేలకు పెంచడం చరిత్రాత్మకమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగారెడ్డిపల్లి, ఎనుములవారిపల్లి, మలకవేముల క్రాస్, మలకవేముల గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పర్యటించారు. లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. సీఎం జగన్‌కు అందరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

బత్తలపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పింఛన్లు పెంచుతామని పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, ఎంపీడీఓ సాయిమనోహర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అధ్యక్షతన పెంచిన పింఛన్ నగదు పంపిణీ చేశారు. మండలంలో గతంలో పింఛన్‌దారుల 4 వేల మంది ఉండగా.. ఈ రోజు 6 వేల మందికి చేరిందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, బండి వీరనారప్ప, బండి నాగభూషణ, హనుమంతరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



గాండ్లపెంటలో లబ్ధిదారులకు పింఛన్ అందజేసిన ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

నేడు పింఛన్ల పంపిణీ..

నల్లచెరువు: మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ బట్టీ హైదర్ వలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలి రావాలని కోరారు.



బత్తలపల్లి మండలం అప్పరాచెరువులో పింఛన్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



ధర్మవరంలో పింఛను సొమ్ము అందిస్తున్న దృశ్యం

టీడీపీవి కుట్ర రాజకీయాలు



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: రానున్న ఎన్నికల్లో ఎలాగైన పేదలకు అందుతున్న నవరత్నాల పథకాలను ఆపేందుకు టీడీపీ, జనసేన, ఎల్లో మీడియా కుట్రలు పన్నుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా చంద్రబాబు ఇష్టానుసారం అబద్ధపు హామీలు ఇస్తూ, రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం ముదిగుబ్బ మండల పరిధిలోని నాగారెడ్డిపల్లి, మలకవేముల క్రాస్, మలకవేముల, ఎనుముల వారిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. 'రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి-ధర్మవరం నియోజకవర్గానికి కేతిరెడ్డి ఎందుకు కావాలి' అన్న అంశాలతో కరపత్రాల్లో ముద్రించిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి వస్తే నవరత్నాలు ఆగిపోతాయన్నారు. ప్రజలంతా కుట్రలను తిప్పికొట్టి జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ఎంతైన ఉందన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నాలుగున్నరేళ్ల కాలంలో నియోజకవర్గం రూపు రేఖలు మారిపోయాయన్నారు. రూ.5 వేల కోట్లతో నియోజకవర్గంలో ఫోర్‌లేన్ నిర్మాణం, జిల్లేడు బండ, బైపాస్‌రోడ్లు, నాడు-నేడు ద్వారా రహదారులు ప్రభుత్వాసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అర్బన్ హెల్త్ సెంటర్‌లు వంటి వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. నవరత్నాల పథకాల ద్వారా రూ.2,282 కోట్ల నిధులను ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ముదిగుబ్బ మండలంలో జిల్లేడు బండ రిజర్వాయర్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంలో 25 వేల ఎకరాల దాకా సస్యశ్యామలం అవుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సీనియర్ నాయకుడు ఇందుకూరు నారాయణరెడ్డి, సర్పంచ్ ఎల్ఐసీ వెంకటరమణ, ఎంపీటీసీ మంజునాథ, సచివాలయ కన్వీనర్‌లు భాస్కర్, రంజిత్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, బయపరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: రాష్ట్రంలో గ్రామస్వరాజ్యం జగనన్న పాలనలోనే సాకారమైందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ముదిగుబ్బ మండల పరిధిలోని మలకవేముల క్రాస్‌లో రూ.4.74 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.38.50 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, రూ.1.70 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు, రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్బీకే, రూ.20.80 లక్షలతో నిర్మించిన విలేజ్‌హెల్త్ క్లినిక్, రూ.33.54 లక్షలతో మనబడి నాడు-నేడు ఫేజ్-1, రూ.86 లక్షలతో నాడు-నేడు పనులు, రూ.24 లక్షలతో కుళాయిల నిర్మాణం, పైప్‌లైన్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమలబాయి, సర్పంచ్ వెంకటరమణ, సేవేనాయక్, ప్రభాకర్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం



కదిరి సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్‌కు మద్దతు తెలుపుతున్న కౌన్సిలర్లు

కదిరి టౌన్: నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి హ్యాట్రిక్ విజయం సాధిస్తామని పార్టీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ స్పష్టం చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు సమన్వయకర్తను దుశ్శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మక్బూల్ అహమ్మద్ మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. పేదల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తామన్నారు. కార్యకర్తలు, నాయకులకు ఎప్పుడు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. 2014 సంవత్సరంలో కదిరి టిక్కెట్ అత్తర్ చాంద్‌బాషాకు కేటాయించారన్నారు. 2024లో సమన్వయకర్తగా బీఎస్ మక్బూల్ అహమ్మద్‌కు టిక్కెట్ కేటాయించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్‌కుమార్, రాజశేఖర్ ఆచారి, షబ్బీర్, ఇస్మాయిల్, దాదాపీర్, మురళి, పిచ్చలి శంకర్, ఓంప్రకాష్, నాషీర్, అల్తాఫ్, గిరిజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్‌ను కదిరిలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మార్యదపూర్వకంగా కలిసారు. మండలంలోని పార్టీ స్థితిగతులపై చర్చించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు పఠాన్ బావాఖన్, శ్రీకంఠరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, సానే అమర్‌నాథ్‌రెడ్డి, డీజే ఈశ్వర్‌రెడ్డి, రామ్‌కిశోర్‌రెడ్డి, బాబూరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన అవసరం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: రహదారి భద్రతపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచకోవాలని కదిరి ఎంవీఐ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం వీవర్స్ కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు ఆధ్వర్యంలో రహదారి భద్రతా నియమాలపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన వారే డ్రైవింగ్ చేయాలన్నారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు వాహనం నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు పాటించేలా చైతన్యం తీసుకుని రావాలని చెప్పారు. అనంతరం రహదారి భద్రత, ప్రమాదాల నివారణ అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. సమావేశంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, రోటరీక్లబ్ కిషోర్‌కుమార్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రమణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రామమందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానం

ప్రశాంతి నిలయం: అయోధ్యలో ఈనెల 22న జరగనున్న రామమందిరం ప్రారంభోత్సవానికి రావాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్ రాజును ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు ఆహ్వానించారు. శుక్రవారం ప్రశాంతి నిలయంలోని ఆయన్ను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచార లక్ష్మణ్ జీ,ప్రాంత సహసంపర్క ప్రముఖ రాఘవేంద్ర జీ.విభాగ సంపర్క్ ప్రముఖ సుబ్బరాజు గుప్తాజీ తదితరులు పాల్గొన్నారు.

కరిమిరెడ్డిపల్లిలో గ్రామసభ

అమడగూరు: మండలంలోని కరిమిరెడ్డిపల్లిలో రెవెన్యూ అధికారులు జాయింట్ భూముల పరిష్కారానికి రైతులతో గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. సాధ్యమైనంతవరకూ చిన్న సర్వే నంబర్లు లేకుండా సర్దుబాటు చేసుకుని పాస్‌పుస్తకాలు చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వీఆర్ఓ మహేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సారా ఊట ధ్వంసం

కదిరి అర్బన్: మండల పరిధిలోని బత్తలపల్లి తండాలో శుక్రవారం కదిరి రూరల్, సెబ్ పోలీసులు నాటు సారా స్థావరాలపై దాడి చేసి 200 లీటర్ల ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ సూర్యనారాయణ, సెబ్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

పూలకుంటపల్లిలో పల్లెనిద్ర

అమడగూరు: మండలంలోని పూలకుంటపల్లిలో శుక్రవారం పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు చట్టాలు, కేసులు, శిక్షలు, హక్కులపై అవగాహన కల్పించారు. మహిళలంతా తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా స్వయం రక్షణ పొందవచ్చన్నారు. అనవసరంగా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాలభైరవ స్వామి జన్మాష్టమి



అలంకరణలో కాలభైరవుడు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని స్వయంభూ కాలభైరవస్వామి ఆలయంలో జన్మాష్టమి వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అర్చకులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పూజారి ధనుంజయాచారి కాలభైరవస్వామికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, అఖండ దివ్యజ్యోతి ప్రవేశం, అర్చన, మహామంగళహారతి చేశారు. రుద్రభైరవ అలంకరణలో దర్శనమిచ్చిన కాలభైరవస్వామికి పూజలు చేపట్టారు. అనంతరం శ్రీ గోదారంగనాథ మహిళా మండలి సభ్యులు కోలాట ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. సాయంత్రం స్వామి గ్రామోత్సవం నిర్వహించారు.

విగ్రహావిష్కరణకు తరలిరండి

గాండ్లపెంట: ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన అనంతపురం ఆర్ట్స్ కళాశాల వద్ద స్వాతంత్య్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శులు చవ్వా శ్రీనివాస రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

తలుపుల: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య రామాలయంలో శుక్రవారం అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలకు పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు ఇంటింటికీ వెళ్లి జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ అక్షింతలను పంపిణీ చేశారు.


పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు



వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి

కదిరి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో నూతనంగా నిర్మించిన హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఒక వెల్నెస్ సెంటర్, మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, అర్బన్ పరిధిలో అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలను ఆధునీకరించి అత్యాధునిక వసతులు కల్పించారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మణికంఠనాయక్, బత్తల ఆదినారాయణ, మండల కన్వీనర్ ప్రకాష్, ఎంపీటీసీ పుల్లయ్య, రామచంద్ర, లోకేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, తదితరులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని 38వ వార్డులో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.25.60 కోట్లు వెచ్చించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మెన్లు వేముల జయరామిరెడ్డి, షేక్ షంషాద్‌బేగం తెలిపారు. పథకాల బోర్డును ఆవిష్కరించి, ఇంటింటికీ తిరిగి పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్లు యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, చింతా యల్లయ్య, కడప రంగస్వామి, వార్డు ఇన్‌చార్జ్‌లు చాంద్‌బాషా, బాలంగోపాల్, నాయకులు జింకా కంబగిరి పాల్గొన్నారు.

భూముల రీసర్వేతో బహుళ ప్రయోజనాలు

ఎన్పీకుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన భూముల రీసర్వేతో రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని డిప్యూటీ తహసీల్దార్ రవీనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముదుపులజీవి గ్రామంలో రీసర్వేపై గ్రామసభ ఏర్పాటు చేశారు. జాయింట్ పట్టాదారులు విభజన చేసుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. రీ సర్వే ద్వారా ప్రతి హక్కుదారుడికి భవిష్యత్తులో తగాదాలు లేకుండా శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ అశోక్, రైతులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

తనకల్లు: మండల పరిధిలోని సింగిరివాండ్లపల్లి క్రీడా మైదానంలో చెరుకూరి మధు ప్రజా హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ ఆదినారాయణ, దొరస్వామి, ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యాయరు. అనంతరం వందేమాతరం టీం (కొక్కంటి క్రాస్), రంగసముద్రం జట్ల మధ్య మొదటి మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన వందేమాతం టీం నిర్ణీత 10 ఓవర్లలో 71 పరుగుల చేసింది. 72 పరుగల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన రంగసముద్రం 7 ఓవర్లలోనే రెండు వికెట్లు నష్టపోయి విజయం సాధించింది. కార్యక్రమంలో ఆర్గనైజర్లు శీనా, లక్ష్మీనారాయణ, రాజు, గజేంద్ర పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కేతిరెడ్డి పర్యటన

బత్తలపల్లి: మండలంలోని మాల్యవంతం పంచాయతీ పరిధిలోని వెంకటగారిపల్లి, అనంతసాగరం, ఎం.చెర్లోపల్లి, చీమలనాగేపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శనివారం పర్యటిస్తారని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి వివరిస్తారని పేర్కొన్నారు.